క్లుప్తంగా

ప్రతి ఒక్కరూ దైవ చింతన అలవర్చుకోవాలి



పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బాలునాయక్, తదితరులు

దేవరకొండ : ప్రతి ఒక్కరూ దైవ చింతన అలవర్చుకోవాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ కోరారు. ఆదివారం దేవరకొండ మండల పరిధిలోని మైనంపల్లి గ్రామంలో బొడ్రాయి(నాభిశిల) మూడో వార్షికోత్సవంలో ఆయన పాల్గొని పూజలు నిర్వహించారు. సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కొర్ర గౌతమిరాంసింగ్, ఆలంపల్లి నర్సింహ, ముక్కమళ్ల వెంకటయ్య, జాల నరసింహారెడ్డి, సిరాజ్‌ఖాన్, శ్రీశైలం యాదవ్, వేణుధర్‌రెడ్డి పాల్గొన్నారు.

ముగిసిన విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు

మాడుగులపల్లి : మండలంలోని కన్నెకల్లు గ్రామంలోని కట్ట మైసమ్మ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు ఆదివారం ఘనంగా ముగిశాయి. ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు ఆలయంలో అమ్మవారికి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. భక్తులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి పూజల్లో పాల్గొన్నారు.

రేపు బీఆర్‌ఎస్ సన్నాహక సమావేశం

దేవరకొండ : ఈనెల 16న దేవరకొండలో బీఆర్‌ఎస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, నల్లగొండ పార్లమెంట్ బీఆర్‌ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు. పట్టణంలోని సాయిశివ గార్డెన్స్‌లో నిర్వహించ తలపెట్టిన పార్టీ నియోజకవర్గ సన్నాహక సమావేశానికి అన్ని మండలాల బీఆర్‌ఎస్ ప్రజా ప్రతినిధులు, మాజీ సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఏఎమ్మార్పీ నీటితో చెరువులు నింపాలి

పెద్దవూర : గుర్రంపోడు మండలంలో ఏఎమ్మార్పీ నీటితో చెరువులను నింపి మూగజీవుల తాగునీటి అవసరాలను తీర్చడంతో పాటు, ఎండిపోతున్న పండ్ల తోటలను కాపాడాలని మండల సీపీఎం కార్యదర్శి వనమాల కామేశ్వర్ అధికారులను కోరారు. పది రోజులుగా పానగల్ ఉదయ సముద్రానికి నీటిని విడుదల చేస్తున్న అధికారులు మరో మూడు రోజుల్లో నీటిని నిలిపివేసే అవకాశం ఉన్నందున మరోవారం నీటి విడుదల కొనసాగించి ప్రధాన కాల్వ వెంట గల కుంటలు, చెరువులు నింపాలని కోరారు. భూగర్భజలాలు అడుగంటి మండలంలో పండ్లతోటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఏర్పడిందన్నారు. మూగజీవులు తాగునీటి కోసం అల్లాడుతున్నాయని, తక్షణమే చెరువులు నింపేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

విద్యుదాఘాతంతో పాడి ఆవు మృతి

మిర్యాలగూడ టౌన్ : విద్యుదాఘాతంతో పాడి ఆవు మృతిచెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. మిర్యాలగూడ మండలం రాయినిపాలెం గ్రామానికి చెందిన చిట్టిబోయిన సైదులుకు చెందిన పాడి ఆవు మేతకు వెళ్లగా రాగిరెడ్డి జగ్గారెడ్డి వ్యవసాయ భూమిలో గల విద్యుత్ తీగ కిందికి వెళ్తుండటంతో ఆ విద్యుత్ లేన్‌కు ప్రమాదవశాత్తు తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. సుమారు ఈ పాడి ఆవు విలువ రూ.70 వేలు ఉంటుందని బాధితుడు సైదులు కన్నీటి పర్యాంతమయ్యారు. తనను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

వైభవంగా ఆలయ బ్రహ్మోత్సవాలు



దేవాలయంలో పూజలు చేస్తున్న పూజారులు

మిర్యాలగూడ అర్బన్ : పట్టణంలోని హనుమాన్‌పేటలో గల శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో 32వ బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా స్వామివారికి సుప్రభాత సేవ, ద్రావిడ ప్రబంధ సేవ, పారాయణం ఊరేగింపు నీరాజనం, మంత్రపుష్పం ఘనంగా నిర్వహించారు. అనంతరంబ భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కారంపూడి వంశీకృష్ణమాచార్యులు, తొడపు హరిగోపాలరావు, కైరపాటి సాంబశివరావు, కుప్పాల సుబ్బారావు, లక్ష్మీనారాయణ, తడకమళ్ల శ్రీనివాస్, చిలుకూరి శ్యాంప్రసాద్, సత్యనారాయణ, బంటు వెంకటేశ్వర్లు, శివప్రసాద్ పాల్గొన్నారు.

బీఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళి

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. మిర్యాలగూడ, నాగార్జునసాగర్, దేవరకొండ నియోజకవర్గాల్లో దళిత, ప్రజా సంఘాలు, వివిధ రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో.. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలు చోట్ల నీలిజెండాలతో అంబేద్కర్ చిత్రపటాలను వాహనాలపై ఉంచి ఊరేగింపు, ర్యాలీలు నిర్వహించారు. - సాక్షి, నెట్‌వర్క్



వేములపల్లి : అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్, తదితర నాయకులు



హాలియా : అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న సాగర్ ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి



మాడుగులపల్లి : తోపుచర్లలో నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘువీర్‌రెడ్డి, తదితరులు



దేవరకొండ : అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్, తదితరులు



నాగార్జునసాగర్ : హిల్‌కాలనీలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న జానారెడ్డి



మిర్యాలగూడ : అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు



హాలియా : అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే నోముల భగత్, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు



అడవిదేవులపల్లి : ఎంపీడీఓ కార్యాలయంలో..



మిర్యాలగూడ టౌన్ : ఆర్టీసీ బస్టాండ్‌లో అన్నదానం చేస్తున్న అద్దె బస్సు యజమానులు



డిండి : తహసీల్దార్ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న అధికారులు



మిర్యాలగూడ అర్బన్ : కేవీపీఎస్ ఆధ్వర్యంలో..



దేవరకొండ : ఆలిండియా సమతా సైనిక్‌దళ్ ఆధ్వర్యంలో..



దేవరకొండ : ముదిగొండలో..



కొండమల్లేపల్లి : కాంగ్రెస్ ఆధ్వర్యంలో..



మిర్యాలగూడ టౌన్ : అంబేద్కర్ యువజన సంఘం ర్యాలీలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ జాతీయ నేత దైద సత్యం మాదిగ



పెద్దఅడిశర్లపల్లి : అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు



మిర్యాలగూడ టౌన్ : తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..



మిర్యాలగూడ అర్బన్ : కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో.



హాలియా : నివాళులర్పిస్తున్న ఏకే ఫౌండేషన్ చైర్మన్ అనిల్‌కుమార్, తదితరులు



కొండమల్లేపల్లి : ప్రజా సంఘాల ఆధ్వర్యంలో..



హాలియా : ఇబ్రహీంపేటలో విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేస్తున్న సామాజిక కార్యకర్త ప్రభాకర్



చందంపేటలో..



తిరుమలగిరి : అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు



నిడమనూరు : అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రజా సంఘాల నాయకులు



మిర్యాలగూడ అర్బన్ : సీపీఐ ఆధ్వర్యంలో..



పెద్దవూర : గుర్రంపోడులో..



చింతపల్లి : తహసీల్దార్ కార్యాలయంలో..

పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థిని గెలిపించాలి

పెద్దఅడిశర్లపల్లి : వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బీఆర్‌ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలుపై ప్రజల్లోకి వెళ్లాలన్నారు. పొలాలు ఎండి పోయి రైతులు ఇబ్బందులు పడుతుంటే అవేమి పట్టనట్టు ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు రవీంద్రకుమార్

ప్రతి ఒక్కరూ భక్తిభావంతో మెలగాలి



పాలెంలో మాజీ ఎమ్మెల్యే భగత్‌ను సన్మానిస్తున్న మాజీ సర్పంచ్ బిల్లకంటి శ్రీనివాస్

హాలియా : ప్రతి ఒక్కరూ భక్తిభావంతో మెలిగి సన్మార్గంలో పయనించాలని సాగర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. ఆదివారం అనుముల మండలంలోని పాలెం గ్రామంలో నిర్వహించిన శ్రీ సీతారామస్వామి ఆలయంలో ధ్వజస్తంభం, బొడ్రాయి ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భం గా మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవచింతన అలవర్చుకోవాలని తద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే భగత్‌ను గ్రామ మాజీ సర్పంచ్ బిల్లకంటి లక్ష్మమ్మ శ్రీనివాస్ శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఆప్కాబ్ మాజీ చైర్మన్ యడవెల్లి విజయేందర్ రెడ్డి, బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా నాయకులు యడవెల్లి మహేందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ వివిధ మండలాల అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, పిడిగం నాగయ్య, చాపల సైదులు, గ్రామ మాజీ సర్పంచ్ బిల్లకంటి లక్ష్మమ్మశ్రీనివాస్, తెల్కపల్లి సాయి, గౌరు సాయి, కాట్నం పెద్ద నాగరాజు, కాట్నం సతీష్ గౌడ్, కాట్నం చిన్న నాగరాజు, బిల్లకంటి రఘు, మామిడి శంకర్, తెల్కపల్లి సందీప్, రమేష్, బ్రహ్మచారి, శివ, కోటేష్, గణేష్ త దితరులు పాల్గొన్నారు.

అగ్నిమాపక వారోత్సవాల కరపత్రం ఆవిష్కరణ

హాలియా : ఈనెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు నిర్వహించనున్న జాతీయ అగ్నిమాపక వారోత్సవాలను విజయవంతం చేయాలని హాలియా అగ్నిమాపక ఇన్‌చార్జ్ అధికారి ఎండీ నిరంజన్ పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హాలియా జెడ్పీహెచ్‌ఎస్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు గుండా కృష్ణమూర్తి అగ్నిమాపక వారోత్సవాల కరపత్రాలను ఆవిష్కరింపజేశారు. అనంతరం కార్యక్రమంలో ఇన్‌చార్జ్ అధికారి ఎండీ నిరంజన్ మాట్లాడుతూ ఈ వారోత్సవాల్లో భాగంగా వారం రోజుల పాటు హాలియా పట్టణంలోని రద్దీ ప్రదేశాలు, పరిశ్రమలు, ఆస్పటల్స్, సినిమా థియేటర్స్, పాఠశాలలు, గృహసముదాయాలు, అపార్ట్‌మెంట్స్, బస్టాండ్ తదితర ప్రదేశాల్లో ప్రజలకు అగ్నిప్రమాదాలపై అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అగ్నిమాపక కేంద్రంలో అమరవీరులకు ఘనంగా నివాళులర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది కోటేశ్వర్‌రావు, రామయ్య, శంకర్, నాగుల్ మీరా, రాంరెడ్డి, సైదానాయక్ తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న హెచ్‌ఎం కృష్ణమూర్తి, అగ్నిమాపక ఇన్‌చార్జ్ అధికారి నిరంజన్

అయ్యప్ప స్వామి ఆలయంలో ఎంపీ అభ్యర్థి పూజలు

హాలియా : అయ్యప్పస్వామి పుట్టిన రోజు వేడుకల సందర్భంగా ఆదివారం స్థానిక ఆంజనేయ స్వామి ఆలయంలో కాంగ్రెస్ పార్టీ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా గురుస్వాముల ఆధ్వర్యంలో కుందూరు రఘువీర్‌రెడ్డి పేరు మీద అర్చనలు చేసి పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలవాలని అయ్యప్పస్వామిని ప్రార్థించి స్వామి వారి తీర్థప్రసాదాలను అందజేశారు.

నాగార్జునసాగర్ : నందికొండ హిల్‌కాలనీలోని అయ్యప్ప స్వామి జన్మదిన వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు.

ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

త్రిపురారం : ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని శ్రీ బాలాజీ న్యూరో కేర్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సునీత అన్నారు. ఆదివారం మండలంలోని దుగ్గెపల్లి గ్రామంలో శ్రీ బాలాజీ న్యూరో కేర్ అండ్ మల్టీ స్పెషాలిటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు మెదడు, కండరాలు, మూర్చ, ఫిట్స్, నరాల బలహీనత వంటి వ్యాధులపై వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారి ఉచింతంగా మందులు పంపిణీ చేశారు. ఉచిత వైద్యశిబిరం నిర్వహించిన శ్రీ బాలాజీ వైద్యసిబ్బందిని గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అభిషేక్, చిలుకూరి గోపినాథ్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే దేశాభివృద్ధి సాధ్యం

దేవరకొండ: లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపుతోనే దేశాభివృద్ధి సాధ్యమని సమాచార హక్కు చట్టం మాజీ కమిషనర్ వర్రె వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం దేవరకొండ పట్టణంలోని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనంలో సమాచార హక్కు సాధన సమితి కార్యదర్శి కేతావత్ రమేష్‌నాయక్ అధ్యక్షతన నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ చట్టం పూర్తిస్థాయిలో అమలైతే అవినీతి లేని పాలన అందుతుందని అన్నారు. సోనియాగాంధీ సమాచార హక్కు చట్టం తీసుకురాగా అదే తరహాలో రాహుల్ గాంధీ పేద ప్రజల అభివృద్ధికి ఐదు గ్యారంటీల పథకాలు ప్రకటించడం అభినందనీయమన్నారు. ప్రభుత్వానికి సంబంధించిన ప్రతి జీఓను ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచడంతో పాటు ఆన్‌లైన్‌లో ఆర్టీఐ దరఖాస్తులు స్వీకరించేలా సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకోవడం హర్షణీయమన్నారు. నలగొండ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అనంతరం సమాచార హక్కు సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు మధుకుమార్, రమేష్, శ్రీనివాస్‌గౌడ్, చంద్రమౌళి, కిషన్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వర్రె వెంకటేశ్వర్లు